ఈనాడు
epaper.eenadu.net

# హైదరాబాద్ మెట్రోపై పుస్తకం




ఈనాడు డిజిటల్, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో నిర్మాణ సమయంలో ఎదురైన సమస్యలపై 'మన మెట్రో.. నగరానికి నజరానా' పుస్తకాన్ని మెట్రో సంస్థ సీపీఆర్వో మల్లాది కృష్ణానంద్ రాశారు. నిర్మాణం జరుగుతున్నప్పుడు పుట్టుకొచ్చిన అనేక వదంతులను నమ్మిన ప్రజలు భయాందోళనలకు గురై ధర్నాలు చేశారని రచయిత తెలిపారు. మెట్రో నిర్మాణానికి అడ్డుగా వచ్చిన ఆలయాలు, దర్గాలు,చర్చిలను వేరే ప్రాంతాలకు మార్చాల్సి వచ్చిందన్నారు. మెట్రో ప్రాజెక్టు వృథా అనుకున్నవారే.. నేడు ప్రాజెక్టు విజయాన్ని నలుగురితో పంచుకుంటున్నారని, ఇలాంటి విషయాలను పుస్తకంలో పొందుపరిచినట్లు ఆయన వివరించారు.

Date : 19/12/2023 EditionName : GREATER HYDERABAD PageNo :